# రిపోర్ట్

• డి. వెంకట్రామయ్య
• చిత్రాలు: మధుసూదనన్

ధనుంజయరావ్ ఈమధ్య అన్నం మానేసి గడ్డి తింటున్నాడు. గడ్డి తినటం అతనికి అలవాటే. అందుకే అడ్డమైన గడ్డీ తిని కేవలం ఇరవయ్యేళ్ళలో అరవైకోట్లు సంపాదించాడు. పంచాయతీ సర్పంచ్ స్థాయి నుంచి పార్లమెంటు సభ్యుడి వరకూ ఎదగడానికి అతనెన్నివిధాల గడ్డి కరిచాడో, ఎవరికి ఎప్పుడేవిధమైన గడ్డి మేపాడో అందరికీ తెలును. అయితే, ఆ గడ్డి వేరు, ఇప్పుడు తను తింటున్న గడ్డి వేరు.

ఇప్పుడు ధనుంజయరావ్ పాపం నిజంగానే గడ్డి తింటున్నాడు! మొలకెత్తాక రెండు మూడు అంగుళాల ఎత్తు పెరిగిన గోధుమ మొలకలు, మొలకెత్తిన ఎత్తని శెనగలు, పెసలు, తరిగిన ఆకులు, తురిమిన కాయలు, ఉప్పూ కారం లేకుండా ఉడకబెట్టిన కూరలు - ఇవీ ఇప్పుడతని ఆహారం! కోళ్ళూ, గొర్రెలూ, మేకలూ తినే ధనుంజయరావ్ ఇప్పుడు కోళ్ళు తినే గింజలూ, మేకలు తినే ఆకులూ తింటున్నాడు! ఎనుబోతులా ఉండి ఆబోతులా తిండి తినే తనకి, ఇప్పుడీ విధంగా 'గడ్డి' తినాల్సిన గతి పట్టినందుకు అతనికి చాలా బాధగా ఉంది. 'అసలీ బతుకు ఒక బతుకేనా' అన్నంత దిగులుగా ఉంది. ''నువ్వు బతకాలంటే, ఆరోగ్యంగా బతకాలంటే ఈ 'గడ్డి' తినక తప్పదు'' అని తెగేసి చెప్పారు వైద్యులు. అయిదు నక్షత్రాల హోటళ్ళ వంటి అతి ఖరీదయిన ఆస్పత్రుల్లో అయిదారు మాసాలుండి, ఆ వెనుక ఆయుర్వేదమూ, అంతకుముందే హోమియో మందులూ వాడి, ఏదీ పనిచెయ్యక ప్రస్తుతం ప్రకృతి వైద్యాన్ని ఆశ్రయించాడు ధనుంజయరావ్. అందుకే, 'బతికి బయటపడటానికీ, గండం గడవటానికీ 'గడ్డి' తింటే మాత్రం ఏం పోయిందిలే' - అని సర్దుకున్నాడు.

చీంబోతులా ఉండే ధనుంజయరావ్ చిక్కి సగమయ్యాడు. అయితేనేం, అతని జబ్బు కుదిరింది. ఆస్పత్రినుంచి ఇంటికి వచ్చీ రాగానే అతని ఒక్కగానొక్క కూతురి పెళ్ళి కుదిరింది. అతని అంతస్తుకీ, హోదాకీ తగ్గ సంబంధమే వచ్చింది. స్టేట్ లో ఆరేళ్ళూ, సెంటర్లో మూడేళ్ళూ మంత్రిగా పనిచేసి, ముచ్చటగా ముప్ఫయ్ కోట్లు మాత్రం సంపాదించిన మురహరిరావు మూడో కొడుకు లక్ష్మీ వరప్రసాద్‌ని చూసి ధనుంజయరావ్ కూతురు ధనలక్ష్మి ముచ్చట పడింది. రాయబారాలు నడిచాయి. బేరాలు సాగాయి. అవతలి వాళ్ళు అయిదు కోట్లు కట్నమడిగితే, 'పదికోట్లకి పైసా తగ్గనివ్వను' అని తనదే పైచెయ్యి అనిపించుకున్నాడు ధనుంజయరావ్! తాను కోరితే కొండ మీద కోతినయినా తెచ్చి ఇవ్వగల సామర్థ్యం తన తండ్రికుందని తెలిసినప్పటికీ, తన కోరిక తెలిసీ తెలియగానే, కోరుకున్న మొగుణ్ణి కూడా తెచ్చి ఇస్తున్నందుకు ధనలక్ష్మి ఎంతగానో సంతోషించింది. 'ఐయామ్ వెరీ వెరీ హ్యాపీ డాడీ... యూ ఆర్ వెరీ వెరీ గ్రేట్ డాడీ...!' అంటూ తండ్రి ముందు తన ఆనందాన్ని మరీ మరీ ప్రకటించింది. తన రోగం కుదిరిన ఆనందాన్నీ తన కూతురి పెళ్ళి కుదిరిన ఆనందాన్నీ అందరి ముందు ప్రకటించదలుచుకున్న ధనుంజయరావ్ ఆ రోజున - అర ఎకరం వైశాల్యం గల తన బంగళా ఆవరణలో బ్రహ్మాండమైన పార్టీ ఏర్పాటు చేశాడు.

* * *

ముసలయ్య అన్నం తిని మూడు రోజులైంది. అతనీ మధ్య అన్నం మానేసి రోజుకో రొట్టెముక్క తింటున్నాడు. అప్పుడప్పుడూ ఓ గుక్కెడు గంజి తాగుతున్నాడు. ఏదీ లేనప్పుడు ఎంచక్కా కడుపు నిండా నీళ్ళు తాగి కడుపులో కాళ్ళెట్టుకు పడుకుంటున్నాడు.

అతని పేరు ముసలయ్యేగాని, వయసు యాభై ఏళ్ళలోపే ఉంటుంది. ఒకప్పుడు తన ఊళ్ళో మూడెకరాల రైతుగా బతికిన ముసలయ్య - వరుసగా మూడేళ్ళు వానలు లేక అప్పుల పాలవటానికీ, అప్పులు తీర్చే మార్గం లేక అయినకాడికి ఆ కాస్త భూమీ తెగనమ్మి రైతు కూలీగా 'ఎదగ'టానికీ, ఆ తర్వాత ఆ కూలి కూడా దొరక్క, పెళ్ళాం బిడ్డల్ని వెంటబెట్టుకుని కడుపు చేత్తో పట్టుకుని పట్నంపుదారి పట్టడానికీ పట్టుమని పదేళ్ళు కూడా పట్టలేదు.

నగరానికొచ్చిన కొత్తలో కొన్నాళ్ళు ముసలయ్య రిక్షా తొక్కాడు. క్రమంగా ఆ నగరం మహా నగరంగా పెరగటంతో పాటు స్కూటర్లూ, మోటార్ సైకిళ్ళూ, ఆటో రిక్షాలూ కూడా పెరిగి ఆదికాలం నాటి సైకిల్ రిక్షాలు ఎక్కేవాళ్ళ సంఖ్య తరగటంతో, రిక్షా తొక్కటం మాని, మార్కెట్లో బరువులెత్తటం ప్రారంభించాడు.

ముసలయ్య జీవితంలో కూడా 'పెరుగుదల' చాలా ఉంది. అతని పిల్లలు పెరిగారు; వాళ్ళ ఆకలి పెరిగింది; అవసరాలు పెరిగాయి; అతను మోసే 'బరువు' పెరిగింది. చివరికో రోజున బరువెక్కువై, నడి బజార్లో అతని నడుం విరిగింది. తోటి కూలీలు మోసుకెళ్ళి ఆస్పత్రిలో చేర్చారు.

ఆ నగరంలో అనేకానేక ఆస్పత్రులున్నాయి. వాటిలో కొన్ని ప్రత్యేక ఆస్పత్రులున్నాయి; 'ఫైవ్ స్టార్' ఆస్పత్రులున్నాయి. ముసలయ్యకి 'ప్రత్యేకత' ఏమీ లేదు గనక, వైద్యం కొనుక్కోడానికి అవసరమైన డబ్బు అతని వద్ద అసలే లేదు గనక 'ప్రభుత్వ బోధనల వైద్యశాల'లో చేరాడు. అక్కడ వైద్యం ఉచితం. కానీ, వైద్యులుండరు. మందులు ఉచితం. మందు



లుండవు. అంచేత నడుం విరిగిన మునలయ్యి లేచి నడవడానికి మూణ్ణెల్లు పట్టింది. 'ప్రభుత్వ బొమికల వైద్యశాల' నుంచి బయటపడేనరికి అతని ఒంట్లో బొమికలు మాత్రమే మిగిలాయి. అతని భార్య మెడలో పుస్తెలు కూడా మిగల్లేదు. అతని ఇంట్లో చింకి చావలూ, నత్తు కుండలూ, అతని పిల్లల శరీరాల మీద చిరిగి చీరికలైన బట్టలూ తప్ప ఇంకేమీ మిగల్లేదు. అయితే, వాళ్ళందరి కడుపుల్లోనూ ఆకలి మాత్రం మిగిలింది.

ఒకప్పుడు వంచిన నడుం ఎత్తకుండా పనిచేసిన మునలయ్యి ఇప్పుడు చతికిలబడి పోవటం తప్ప చటుక్కున వంగలేడు, వంచిన నడుం వెంటనే ఎత్తలేడు. కూలిన చెట్టులాంటి అతని కిప్పుడు కూలిపనులు కూడా దొరకటంలేదు. కాస్త తేలిగ్గా ఉండే పని ఏదయినా దొరికినప్పుడు చేస్తున్నాడు. దొరకనప్పుడు పస్తులుంటున్నాడు.

ధనుంజయరావ్ ఇంట్లో ఆ రాత్రి జరుగుతున్న పార్టీలో మునలయ్యికి పని దొరికింది. కుర్చీలూ, బల్లలూ తుడవటానికీ, ప్లేట్లూ, గ్లానులూ కడగటానికీ పట్టుకొచ్చిన పదిమంది కూలివాళ్ళలో మునలయ్యి కూడా ఉన్నాడు.

పార్టీ ఫెళ్ళుమని జరుగుతోంది. పెళ్ళి కంటే ఘనంగా జరుగుతోంది.

పంచాయతీ నర్పంచ్ స్థాయి నుంచి పార్లమెంటు నభ్యుడిగా ఎదిగినట్టుగానే, 'సి' క్లానునుంచి 'ఎ' క్లాను కాంట్రాక్టర్‌గా ఎదిగిన ధనుంజయరావ్ చేతిలో ఇప్పుడు మూడు రాష్ట్రాలకి చెందిన నాలుగు వందల కోట్ల రూపాయల 'వర్క్స్' ఉన్నాయి. పెద్ద పెద్ద కాలువల మీదా, చిన్న చిన్న నదుల మీదా వంతెనలు నిర్మించటంలో అతనికి పెద్ద పేరుంది. ఆరేళ్ళపాటు అతను కట్టిన ఒక బ్రిడ్జి ఆ తర్వాత ఆర్నెల్లకే కూలిందనీ, కొన్ని నందర్భాల్లో కాలువల మీద కాకుండా, కేవలం కాగితాల మీద వంతెనలు కట్టి కోట్లు నంపాదించాడని కూడా కొందరు అంటూ ఉంటారు.

ధనుంజయరావ్‌కి అంతటి పేరు ప్రఖ్యాతులుండబట్టే అతని పార్టీకి అంత మంది వచ్చారు. కాంట్రాక్టర్లొచ్చారు; ఇంజనీర్లొచ్చారు; డాక్టర్లొచ్చారు; సినిమా యాక్టర్లొచ్చారు; ఎమ్మెల్యేలొచ్చారు; ఎంపీలొచ్చారు; ప్రభుత్వాధికారులొచ్చారు; ప్రతిపక్ష నాయకులూ వచ్చారు. కొందరు ఒంటరిగా, కొందరు జంటగా, కొందరు ధర్మపత్నీ నమేతంగా, మరికొందరు అధర్మపత్నీ నహితంగా వచ్చారు.

ఆ రాత్రి అక్కడికొచ్చిన ఆడవాళ్ళ ఒంటిమీదున్న ఆభరణాలతో ఏ నగరంలోనైనా నరే రెండుమూడు నగల షాపులు తెరవొచ్చు. వాళ్ళు కట్టిన పట్టుచీరలతో కనీనం ఒక చీరల దుకాణం పెట్టొచ్చు.

ఆ రాత్రి అనలు రాత్రిలా లేదు. పట్టపగల్లా ఉంది. నూర్యుడూ చంద్రుడూ ఒకేసారి వెలుగుతున్నట్టుగా ఉంది.

ఆ రాత్రి ధనుంజయరావ్ తన ఇంటి ఆవరణలో ప్రతి చెట్టుకీ చంద్రుణ్ణి వేలాడదీశాడు; కొమ్మల మీదా, రెమ్మల మీదా రంగు రంగుల నక్షత్రాలు మొలిపించాడు.

ఆ రాత్రి అక్కడ విదేశీ మద్యం ఏరులై పారింది. ఆ రాత్రి అక్కడ దేశవాళీ పద్యాలూ, విదేశీ బూతు జోకులూ విస్కీ సోడాలు కలిసినట్టుగా కలగలిసిపోయాయి. ఆడా మగా విడివిడిగా, కలివిడిగా మాట్లాడే మాటలూ, పాడే పాటలూ, ఆడే ఆటలూ, నవ్వే నవ్వులూ, వారి కేరింతలూ వాడవాడంతా వినిపిస్తున్నాయి. ఆ రాత్రి అక్కడ వండిన, వడ్డించిన వింత వింత వంటకాల ఘాటు పరిమళాలు ఆ పరిసరాల్లో అరమైలు దూరం వ్యాపించాయి.


కొందరు తాగుతున్నారు. కొందరు వాగుతున్నారు. కొందరు వింటున్నారు. కొందరు తింటున్నారు. మరికొందరు ఆ పనులన్నీ ఏక కాలంలో చేసే ప్రయత్నం చేస్తున్నారు.

ఈమధ్య వరుసనే రెండు హిట్లు కొట్టి, తన రేటు రెట్టింపు పెంచిన కుర్ర హీరో ఏకకాలంలో అరడజనుమంది అమ్మాయిల్ని 'ఎంటర్‌టెయిన్' చేసే ప్రయత్నంలో ఉన్నాడు. తెర మీద అర్ధ భాగం ఒళ్ళు చూపించే వర్ధమాన నటి అతన్ని చూసి 'అర్థవంతంగా' నవ్వుతోంది.

పాత మంత్రిగారి కొత్త భార్య చూపుల్లో ఏదో మత్తూ గమ్మత్తూ ఉందని అప్పుడే గ్రహించిన ఒక బిజినెస్ మేగ్నెట్ ఆమెతో పరిచయం పెంచుకునే ప్రయత్నంలో ఉన్నాడు.

ఈ ధనలక్ష్మిని నేనెందుకు చేనుకోకపోతినా అని ధనుంజయరావ్ కూతుర్ని ఆ రోజునే చూసిన మరో ధనవంతుడి కుమారరత్నం ఆలోచనలో పడ్డాడు.

రోజుకి అయిదారు ఆపరేషన్లు అవలీలగా చేసి, లక్షల కొద్దీ గడిస్తున్న 'వక్షస్థల శస్త్ర చికిత్సా నిపుణుడు' (థొరాసిక్ నర్జన్) పక్షపాతం చూపకుండా, తన పక్కనే కూర్చున్న ఎంపీగారి ఉంపుడుగత్తె వక్షాన్నీ ఎదురుగా కూర్చుని మాటి మాటికీ పైట ఎగరేస్తున్న ఎమ్మెల్యేగారి పడుచుకూతురి వక్షాన్నీ కూడా పదే పదే పరీక్షిస్తున్నాడు; అదే పనిగా చూస్తున్నాడు.




ఆ రాత్రికి నమయం లేదు. ఎంత నమయం గడిచినా ఏమీ ఫర్వాలేదనీ, అనలా రాత్రి అంతమవటానికి అవకాశం లేదనీ ధనుంజయరావ్ తన అతిథులందరికీ హామీ ఇస్తున్నాడు. 'నైట్ ఈజ్ స్టిల్ వెరీ యంగ్...' అని కూడా అందర్నీ ప్రోత్సహిస్తున్నాడు. ఎవరూ 'గుడ్‌నైట్' చెప్పడానికి వీల్లేదని హెచ్చరిస్తున్నాడు.

అతని హామీలూ, హెచ్చరికలూ, అభ్యర్థనలూ అక్కడెవరూ పట్టించుకునే స్థితిలో లేరు. కొందరు ఊగుతున్నారు; కొందరు తూగుతున్నారు; మరికొందరు జోగుతున్నారు. అయినా, సీసాలకి సీసాలు ఖాళీ అవుతూనే ఉన్నాయి. ఖాళీ అయిన గ్లానులు మరుక్షణంలో నిండుతూనే ఉన్నాయి.


ధనుంజయరావ్‌కి దేశభక్తి ఎక్కువ. అంచేత 'మందు' విదేశీయమైనా, విందులో మటుకు అచ్చమైన దేశవాళీ వంటకాలు చేయించాడు. నాటు కోళ్ళు కోయించాడు. ఏటి పిట్టలూ, మంచినీటి చేపలూ, ఉప్పునీటి రొయ్యలూ తెప్పించాడు. సీమపంది మాంసానికి అదనంగా అడివి పంది మాంసం కూడా వండించాడు. కుందేలు మాంసం ముందే ఏర్పాటు చేశాడు. మేక మాంసంతో ప్రత్యేకమైన వంటకాలు చేయించినా, పీతలు మాత్రం పాత పద్ధతిలో వండించాడు. ఆ విధంగా అన్ని విధాలయిన భూచర, జలచర, వాయుచర జీవాలన్నిటి మాంసాలూ ఆ విందులో ఉన్నాయి, ఒక్క నరమాంసం తప్ప.

మాంసాహారం గిట్టనివాళ్ళూ, ముట్టని వాళ్ళూ పట్టుమని పదిమంది లేకపోయినప్పటికీ, వాళ్ళ కోసం ఇరవై రకాల శాకాహార వంటకాలు చేయించాడు ధనుంజయరావ్.

ఆ రోజు అక్కడ వండిన వంటకాలు అయిదారు కుటుంబాలకి అధమ పక్షం ఆర్నెల్లు నరిపోతాయి. ఆ రోజు అక్కడి కొచ్చిన వాళ్ళు తాగిన 'పానీయాల' ఖర్చుతో సామాన్యమైన పది కుటుంబాలు నంవత్సరం పాటు బతకొచ్చు.

'బతికినన్నాళ్ళూ హాయిగా బతకాలి; తాగాలి; తినాలి; ఆనందించాలి. లేని పక్షంలో ఈ బతుకు వ్యర్థం' - అనే అర్థమొచ్చేట్టుగా హిందీ పాట

ధనుంజయరావ్ ఇంట్లో ఆ రాత్రి జరుగుతున్న పార్టీలో మునలయ్యికి
పని దొరికింది. కుర్చీలూ, బల్లలూ తుడవటానికీ, ప్లేట్లూ, గ్లానులూ
కడగటానికీ పట్టుకొచ్చిన పదిమంది కూలివాళ్ళలో మునలయ్యి కూడా ఉన్నాడు.



**ఆ రోజు అక్కడికొచ్చిన వాళ్ళు తాగిన 'పానీయాల'**

**ఖర్చుతో సామాన్యమైన పది కుటుంబాలు సంవత్సరం పాటు బతకొచ్చు.**

పాడుతున్నాడు మందు కాస్త ఎక్కువగా పుచ్చుకున్న ఒక మరాఠీ పెద్దమనిషి ఆ పాట విని మరో అయిదారుగురికి ఆవేశమొచ్చి తలో పాట అందుకున్నారు. ఆటలేని పాటెందుకని కొందరు లేచి, డాన్స్ చెయ్యటం మొదలెట్టారు.

ఆటపాటల జోరూ హోరూ ఆ తరువాత కాస్సేపటికి తగ్గినా, మాటలు మందగించినా, అడుగులు తడబడినా, ఎందరు తూలినా, ఎన్ని గ్లాసులు పగిలినా, ఎవరేమి తాగుతున్నారో, ఎవరేమి తింటున్నారో తెలీకపోయినా, ఆడ, మగ తేడాలు తెలీని పరమానంద స్థాయికి చేరుకుని, పరాకాష్ఠనందుకునే వరకూ, భళ్ళున తెల్లవారేవరకూ పార్టీ నడుస్తూనే ఉంది.



* * *

నడవలేక నడవలేక నడుస్తున్నాడు మునలయ్య. అప్పటికే రెండు బారల పొద్దెక్కింది. వేసవికాలపు ఎండ చురచురమంటోంది. అతని కళ్ళు మండుతున్నాయి. కాళ్ళు బరువెక్కి అడుగు ముందుకు వెయ్యటం కష్టంగా ఉంది. కడుపులో తెములుతోంది.

మూడు రోజుల్నించి అన్నం మొహం చూడని మునలయ్య అంతకు ముందు రోజు సాయంత్రం నాలుగు గంటలనుంచి, అప్పటికి అరగంట క్రితం వరకూ ధనుంజయరావ్ ఇంట్లో పని చేస్తూనే ఉన్నాడు; అరక్షణం తీరిక లేకుండా పాత్రలు తోముతూనే ఉన్నాడు. ప్లేట్లూ, గ్లాసులూ కడుగుతూనే ఉన్నాడు; తుడుస్తూనే ఉన్నాడు; ఎంగిలి ప్లేట్లు ఎత్తుతూనే ఉన్నాడు.

కనీ వినీ ఎరుగని, కలలో కూడా చూడని ఎన్నో అద్భుతమైన వంటకాలు కళ్ళముందు కుప్పలు తెప్పలుగా కనిపిస్తున్నా ఆ గుమగుమలకి నోరూరుతున్నా నోరు తెరుచుకు చూట్టం తప్ప ఇంకేమీ చేయలేకపోయాడు మునలయ్య. పార్టీ ముగిసి, అతిథులంతా వెళ్ళేవరకూ ముష్టి వెధవలెవరూ ముద్ద ముట్టుకోడానికి వీల్లేదని ధనుంజయరావ్ ముందుగానే హెచ్చరించాడు. అంచేత ఆ 'ముష్టి' వెధవల్లో ఒకడైన మునలయ్యకి కూడా ఆ రాత్రి రెండు మూడు సార్లు టీ నీళ్ళు తప్ప, తినడానికేమీ దొరకలేదు. తెల్లవారాక, అన్ని పనులూ అయ్యాక, అందరూ తిన్నాక అడుగు బొడుగున మిగిలిన పదార్థాలూ, ఎవరికీ నచ్చక వదిలేసిన వంటకాలూ ఒక విస్తట్లో వేసి అతని చేతికిచ్చారు.

మునలయ్యకి అప్పటికే ఆకలి చచ్చిపోయింది. అప్పుడేమీ తిన బుద్ధి కాలేదు. ఇంటికి పట్టుకెళ్తే, పెళ్ళాం బిడ్డలు కూడా తింటారని ఆశతో అవన్నీ మూట కట్టుకుని, ధనుంజయరావ్ గుమాస్తా దయతో యిచ్చిన ఇరవైరూపాయలూ భద్రంగా బొడ్లో దోపుకుని ఇంటికి బయల్దేరాడు.

* * *

పడుతూ లేస్తూ మునలయ్య ఇంటికి చేరేసరికి దాదాపు పదిగంటలైంది. ధనుంజయరావ్ ఇంటి నుంచి తెచ్చిన వంటకాలన్నీ చూసి మునలయ్య పెళ్ళాం బిడ్డలు మురిసి పోయారు. అందరూ కలిసి ఆబగా, ఆత్రంగా తిన్నారు. అయితే, వాంతులూ విరేచనాలతో ఆ సాయంత్రానికి వాళ్ళంతా ఆస్పత్రి పాలు కావటం, ఆ మర్నాడు మునలయ్య చావటం, ఆ మురికి వాడలో అప్పుడప్పుడే వ్యాపిస్తున్న 'అతిసార' వ్యాధి వల్లనే తప్ప, ధనుంజయరావ్ పార్టీలో మిగిలిపోయిన ఆహారం పాచిపోవడం వల్ల మాత్రం కాదని ధర్మాసుపత్రి డాక్టర్లు - వివరాలడిగిన విలేఖరులతో తెగేసి చెప్పారు. ■